ప్రజాశక్తి
www.prajasakti.com
గురువారం 15 ఫిబ్రవరి 2024

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి – కడప అర్బన్

చాంద్‌బి మెమో రియల్ ట్రస్ట్ తరపున సిఎ చదువుతున్న వి.లక్ష్మీదేవి కుమారుడు వి.రాజేష్‌రెడ్డికి సీనియర్ ఆడిటర్ లయన్ పఠాన్ ఖాసీంఖాన్, ప్రముఖ ఆడిటర్ పి.షరీఫ్ ఖాన్ రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం ఈ మొత్తాన్ని ఖాసీంఖాన్ ఛాంబర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తల్లి పేరుమీద చాంద్ బి మెమోరియల్ ట్రస్ట్ స్థాపించామని పేర్కొన్నారు. రెండేళ్లకు రూ.40వేలు అందిస్తామని తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఖాసీంఖాన్, షరీఫ్‌ఖాన్

బకాయిల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సహించం

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగ, ఎన్‌జిఒ నాయకుల నిరసన

కడప : నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తున్న ఎన్‌జిఒ జెఎసి నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఎపి జెఎసి రాష్ట్ర సెక్రెటరీ జనరల్ హృదయ రాజు, జిల్లా చైర్మన్ బి.శ్రీనివాసులు, కన్వీనర్ డి.రవికుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల నీటిపారుదల శాఖ కార్యాల ఆవరణలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను చెల్లించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు పరచకుపోవడం దుర్మార్గమైన చర్యన్నారు. పిఆర్‌సి కమిషన్ నియమించినప్పటికిని ఇంతవరకు పిఆర్‌సికి సంబంధించిన పని మొదలు కాకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. పెరిగిన ధరల అనుగుణంగా 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే రూ.20 వేల కోట్ల ఆర్థిక బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15, 16 తేదీలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయనున్నారని పేర్కొన్నారు. 17వ తేదీ తాలూకా స్థాయిలో ర్యాలీలు, ధర్నా చేపట్టాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. 25వ తేదీ జిల్లా స్థాయిలో ర్యాలీలు, ధర్నా పెద్ద ఎత్తున చేయాలని పిలుపునిచ్చారు. అప్పటికి ప్రభుత్వం సమస్యల పట్ల స్పందించకపోతే 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి.శ్రీనివాసులు, శైలేశ్వర్‌రెడ్డి, భూషణం, పద్మనాభరావు, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు కాటమయ్య, జానకి, కమల్ బాష, ఎపిటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు టి.వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ రాళ్లపల్లి అబ్దుల్లా పాల్గొన్నారు.

బద్వేలు : ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లిం చాలని ఎపి జెఎసి బద్వేలు తాలూకా కన్వీనర్ టి.నరసింహారెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సి.రామ చంద్రారెడ్డి అన్నారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో బద్వేలు తాలూకా జెఎసి ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి బద్వేల్ మండలం తహ శీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల జగన్ సర్కార్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని విమర్శిం చారు. ఉద్యోగుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లిస్తామని, తాము అధికారంలోకి వచ్చిన వారం లోపే సిపిఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఎన్నికలకు ముందు నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న ప్రభుత్వం ఉద్యోగుల జీతాల్లో కోత విధించి చరిత్రకెక్కిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యా యులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించకపోగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఎపిజిఎల్ఐ సొమ్ములను సైతం ఉద్యోగులకు తెలియకుండానే ప్రభుత్వం కాజేసి తమ అవసరాల కోసం వాడుకుందన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ, పిఆర్‌సి, సరెండర్ లీవ్, మెడికల్ రీయంబర్స్‌మెంట్ తదితర బకాయిలను సంవత్సరాల కాలంగా చెల్లిం చకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. కార్యక్ర మంలో ఎపి ఎన్‌జిఒ తాలూకా అధ్యక్షులు ఆర్.అమ ర్నాథరెడ్డి, ఉపాధ్యక్షులు బి.మల్లికార్జునరావు, ట్రెజరర్ వి.శివరామిరెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి, సెక్రటరీ కత్తి బ్రహ్మయ్య, ట్రెజరర్ సి.గంగన్న, యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, ఎస్టీయూ బద్వేల్ మండల అధ్యక్షులు ఎస్.రమేష్ రాజా నాయకులు పిచ్చయ్య, మాబు హుస్సేన్, ఎం.క్రిస్టఫర్ పాల్గొన్నారు.

బద్వేలు : డిటికి వినతిపత్రం ఇస్తున్న జెఎసి నాయకులు

రాజంపేటలో రసవత్తర పోరు



టిడిపి టికెట్ రేసులో బత్యాల, రాజు, గంటా
ఐవిఆర్ఎస్ సర్వేలో పోటాపోటీగా నేతలు
టిడిపి కేడర్‌లో ఉత్కంఠ

ప్రజాశక్తి – కడప ప్రతినిధి

రాజంపేట టిడిపిలో రసవత్తర రాజకీయం నడుస్తోంది. ప్రతిపక్ష టిడిపి టికెట్ రేసులో అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్‌రాజు, పారిశ్రామికవేత్త గంటా నరహరి నిలిచారు. 2019 సార్వత్రిక ఎన్నికల దగ్గర నుంచి బత్యాల రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి గాలి బలంగా వీచడంతో ఆయన ఓటమిని చవిచూశారు. అప్పటి నుంచి టిడిపి ఇన్‌ఛార్జిగా నియోజకవర్గ రాజకీయాన్ని చురుకుగా నడిపిస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టికెట్ రేసులో నిలిచారు. ఈయనతో పాటు 2019 సార్వత్రిక ఎన్నికల్లో విద్యావేత్త జగన్మోహన్‌రాజు టికెట్ రేసులో నిలిచారు. రాజకీయ సమీకరణల నేపథ్యంలో టికెట్ లభించ లేదు. అయినప్పటికీ నిరాశ చెందకుండా పార్టీకి సేవలందించారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షునిగా నియమితులయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో రాజంపేట టిడిపి టికెట్ ఆశావహుల్లో పోటాపోటీగా నిలిచారు. టిడిపి టికెట్ రేసులో వీరి మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో తిరుపతికి చెందిన పారిశ్రామికవేత్త గంటా నరహరి టికెట్ రేసులోకి దూసుకురావడంతో ఉత్కంఠ భరిత ముక్కోణపు పోటీ నెలకొంది. రాజంపేట అసెంబ్లీ బరిలో దశాబ్దాలుగా రెడ్డి, బలిజ సామాజిక వర్గాలకు చెందిన నేతలు నాయకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. కొత్తగా రాజు సామాజికవర్గానికి చెందిన విద్యావేత్త ఎన్నికల బరిలో నిలవడంతో ఎనలేని ఉత్కంఠ నెలకొంది. పిఆర్‌పి రంగ ప్రవేశం చేసినప్పటి దగ్గర నుంచి రాజుల సామాజికవర్గం ఎన్నికల తెరపైకి రావడం తెలిసిందే. తాజా సార్వత్రిక ఎన్నికల్లో బలమైన ఆశావహుల్లో ఒకరుగా మారడం మారనున్న రాజకీయ చిత్రానికి అద్దం పడుతోందనే వాదన వినిపిస్తోంది. రెండ్రోజులుగా ప్రతిపక్ష టిడిపి తరుపున పలు సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఐవిఆర్ఎస్ సర్వే సంస్థ నిర్వహించిన సర్వేలో రాజంపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాలకు పోటాపోటీగా రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి జగన్మోహన్‌రాజు నిలిచినట్లు తెలుస్తోంది. వీరితోపాటు గాంటా పోటీలో నిలిచినట్లు సమాచారం. ఈయన సైతం ప్రజల్లో విస్తృతంగా తిరుగుతూ ప్రజాహిత కార్యక్రమాల్లో చురుకుగ్గా పాల్గొనడంతో త్రిముఖ పోటీ నెలకొంది. అధికార వైసిపి రాజంపేట సమన్వయకర్తగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిని నియమించడం, సిట్టింగ్ ఎమ్మెల్యే సోదరునికి రాజ్యసభ పదవిని కట్టబెట్టడం వంటి రాజకీయ పరిణామాలను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. రాజంపేట టిడిపి టికెట్‌ను సత్వరమే ప్రకటించాల్సిన అవసరం ఉందనే వాదన వినిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాజంపేటలో టిడిపి గెలుపునకు సానుకూల అవకాశాలు నెలకొనడంతో ఆశావహుల్లో ఆశలు పెరిగిపోయాయి. అధికార పక్ష నాయకత్వానికి ధీటుగా ఆర్థిక, రాజకీయ, సామాజిక, మేథోపరమైన స్ఫూర్తిదాయకంగా ఎదుర్కొగలిగే నాయకుల్ని ఎన్నికల బరిలో నిలిపి తేనే ప్రయోజనం లభించే అవకాశం ఉంది.

గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి

- స్కూటర్ ర్యాలీలో కార్మిక, రైతు, వ్య.కా. సంఘాల నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ ఈ నెల 16న నిర్వహించే గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు, ఎఐటియుసి, ఎపి రైతు, వ్యవసాయ సహకార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్కూటర్ ర్యాలీ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ప్రారంభమై సంధ్యా, కోటిరెడ్డి సర్కిల్, జియాన్ కాలేజీ, ఎన్టీఆర్ సర్కిల్, ఏడు రోడ్లు, పొట్టి శ్రీరాములు సర్కిల్, వన్‌టౌన్, ఒకటవ గాంధీ బొమ్మ, రాయల్ థియేటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శులు మనోహర్, నాగసుబ్బారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా, అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, అన్వేష్ మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కౌలు రైతులకు పంట రుణాలు, పంట నష్టం, ఇన్సూరెన్స్ సౌకర్యం భూ యజమానితో సంబంధం లేకుండా కల్పించాలని, ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం రూ.600 చెల్లించాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికుల మెడపై పెట్టిన కత్తి హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరుతూ గ్రామీణ బంద్, ట్రాన్స్‌పోర్ట్ సమ్మె, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, సుబ్బయ్య, సిఐటియు మున్సిపల్ నగర నాయకులు రవి, ఆనంద్ ఉదయ్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా, నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధం కడప నగర కార్యదర్శి తారక రామారావు, ఎఐటియుసి నగర నాయకులు నాగిరెడ్డి, సుబ్బారాయుడు, హుస్సేన్, రామాంజనేయులు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి మునెయ్య పాల్గొన్నారు.

స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ సంఘాల నాయకులు

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ప్రజ్ఞా వికాస పరీక్ష విజయవంతం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-కలసపాడు

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్, విజయభారతి స్కూళ్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రజ్ఞా వికాస పరీక్షకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి తెలిపారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్ఞా వికాస పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షలకు ఏ విధంగా చదివితే మంచి మార్కులు సాధించొచ్చు చెప్తూ ఒక ఉన్నతమైన విద్యార్థిగా మారాలంటే ఏ విధంగా చదువులో విద్యార్థులు ఎలా రాణించాలో క్రమశిక్షణతో కూడిన విద్య మనిషికి ఎంత అవసరమో తెలియజేశారు. ప్రయివేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎక్కువై ప్రభుత్వ బడులు కళాశాలల ప్రభుత్వ విద్యారంగం కుదేలయ్యిందన్నారు. విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చదివి మంచి మార్కులు సాధించి ప్రభుత్వ విద్యాలయాలు ప్రయివేట్ కార్పొరేట్ వాటి కంటే తక్కువ ఏమి కాదని నిరూపించాలని విద్యార్థులను కోరారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల స్థాయిలో మొదటి మూడు బహుమతులు, జిల్లా స్థాయిలో టాప్ 10 ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలలో చదివేవిద్యార్థులంతా ఈ పరీక్షలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విజయ భాస్కర్, వంశీ, ప్రవీణ్ హరీష్, జయాకర్, నాగేంద్ర పాల్గొన్నారు.

ఫేక్ ఫేస్‌బుక్‌లో పోస్టింగులు పెట్టిన వ్యక్తి అరెస్టు

- ఎఎస్‌పి లోసారి సుధాకర్

ప్రజాశక్తి-కడప అర్బన్

ఫేక్‌ఫేస్‌బుక్ క్రియేట్ చేసి అసభ్యకర పోస్టులు పెట్టిన పినపాల ఉదయ భూషణ్‌ను పులివెందుల పోలీసులు ఈ నెల 13న విశాఖపట్నంలో అరెస్టు చేశారని ఎఎస్‌పి లోసారి సుధాకర్ తెలిపారు. బుధవారం పోలీస్ పెన్నార్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయ భూషణ్ విశాఖపట్నం, మహారాణిపేటలో గల సరోజిని రోడ్డులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. జనవరి 13న వర్రా రవీంద్రారెడ్డి పేరుమీద ఫేక్ ఫేస్‌బుక్‌లో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేశారని చెప్పారు. ఫోటోను ప్రొఫైల్ పిక్చర్‌గా పెట్టి ఫేసుబుక్‌లో వైఎస్ షర్మిల, వైఎస్ సునీతపై అసభ్యకర పదజాలంతో అవమానించే విధంగా పోస్టులు పెట్టారని పేర్కొన్నారు. ఈ విషయంపై రవీంద్రారెడ్డి తన పేరుతో, ఫోటోను ఉపయోగించి ఫేక్ ఫేస్‌బుక్‌లో ప్రొఫైల్ క్రియేట్ చేసి పోస్టింగులు పెడుతున్నారని, కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని పులివెందుల పోలీసులు సైబర్ క్రైమ్ వారు రెండు టీములుగా ఏర్పడి విచారణ ప్రారంభించారని చెప్పారు. సైబర్ క్రైమ్ పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ముద్దాయి ఉన్న ప్రదేశాన్ని గుర్తించారని తెలిపారు. విశాఖపట్నంలో నిందితుడిని అరెస్టు చేసి యాపిల్ ఐఫోన్‌ను స్వాధీనం చేసుకుందామని పేర్కొన్నారు. నిందితుడు టిడిపి వీరాభిమానిగా గుర్తించామని తెలిపారు. సమావేశంలో పులివెందుల డిఎస్పి వినోద్ కుమార్, సిఐ శంకర్ రెడ్డి పాల్గొన్నారు. కేసును చేయించిన పోలీసులను ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ అభినందించారు.

మాట్లాడుతున్న ఎఎస్‌పి లోసారి సుధాకర్

తవ్వా వెంకటయ్యకు సన్మానం

ప్రజాశక్తి – కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, అధికార భాషా సంఘం సభ్యులుగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా లలిత కళానికేతన్ వారి ఆధ్వర్యంలో ఖాజీపేట మండలం తుడుమలదిన్నె గ్రామంలో పౌర సన్మానం నిర్వహించారు. లలిత కళానికేతన్ అధ్యక్షులు వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తల్లి ఓబులమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13వ తేదీన సాహిత్య కళా రంగాలకు చెందిన ఒక ప్రముఖ వ్యక్తిని సత్కరించాలని నిర్ణయించినట్లు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ తవ్వా వెంకటయ్యను సత్కరించామని, ఈ ఆనవాయితీ మునుముందు కూడా కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మూల పెద్ద ముని రెడ్డి, మూల ఈశ్వర్ రెడ్డి, మూల చిన్న అయ్యవారు రెడ్డి, మూల శివారెడ్డి, స్వామిరెడ్డి, బాలసుబ్బారెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బోధనలో సాంకేతికతను ఉపయోగించండి

ప్రజాశక్తి-కడపఅర్బన్: బోధనతో సాంకేతికతను ఉపయోగించుకోవాలని డిప్యూటీ డిఇఒ రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సభా భవన్లో ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ విద్యను బోధనలో ఉపయోగించడం ద్వారా సాధారణ విద్యార్థులతో పాటు దివ్యాంగులకు ఎనలేని ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రతి ఉపా ధ్యాయుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచుకుని విద్యార్థులకు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని సహిత విద్యా ఉపాధ్యాయులకు ట్యాబులు ఇచ్చామని, వాటిని ఉపయోగించుకుని విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించాలని సూచించారు. రాష్ట్ర సహాయ సహిత విద్య సమన్వ యకర్త మల్లికార్జున, రిసోర్స్ పర్సన్స్ సునీల్ కుమార్, మహాలక్ష్మి నాయుడు దివ్యాంగులకు ఉద్దేశించిన వివిధ యాప్లను గురించి ఉపాధ్యా యులకు పరిచయం చేశారు. కార్యక్రమంలో సహిత విద్యా సమన్వయ కర్త మిట్టా కేశవరెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారిని ధనలక్ష్మి, సహా యక సహిత విద్యా సమన్వయ కర్త ఉమ్మడి రమణమూర్తిపాల్గొన్నారు.

బిసిలకు 3 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి – బద్వేలు : బిసిలకు మూడు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బి.సి చైతన్య సమితి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి.సి రమణ, జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి, ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్షులు సత్తార్, రజక సంఘం నాయకులు వెంకటరమణ, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి జి.నాగార్జున, ముస్లిం మైనారిటీ నాయకులు కె.బి రసూల్, షేక్ ఖాజా గౌస్, నాయకులు మస్తానయ్య, రాజగోపాల్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి – కడప అర్బన్ : నగర పాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కడప వారి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. బుధవారం ఓం శాంతినగర్ సేవా కేంద్రంలో కార్మికులకు 'ఆధ్యాత్మిక విలువలతో కూడిన జీవన విధానం'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో శాంతి అనుభవం వచ్చిందని తెలిపారు. గీత దీది, ప్రదీప అక్కయ్య మాట్లాడుతూ కార్మికులు ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని చెప్పారు.

రేపు రాయలసీమ స్థాయి సమావేశం : డిసిసి

ప్రజాశక్తి – కడప : ఈ నెల 16వ తేదీన అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ రాయలసీమ స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు అన్నారు. బుధవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పిసిసి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు విష్ణుప్రితమ్‌రెడ్డి, పిసిసి డెలిగేట్ పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ధ్రువకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలుంటే డిఎల్ఎస్ఎ దృష్టికి తీసుకురండి

ప్రజాశక్తి – కడప : ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ (డిఎల్ఎస్ఎ) దృష్టికి తీసుకురావాలని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఆదేశాల మేరకు బుధ వారం గాంధీ నగర్ మున్సిపల్ హైస్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంతా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. మనోహర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ శ్రీ వీరాంజనేయ, సుబ్బరామయ్య, గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్ ఇన్‌ఛార్జ్ హెడ్మాస్టర్ అశ్రీఫున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీరలతో ఎర!

ఐషర్‌లో యథేచ్ఛగా పంపిణీ
సింహాద్రిపురం 'ఆసరా' సభలో తాయిలాలు

ప్రజాశక్తి – కడప ప్రతినిధి

జిల్లాలో ఎన్నికల తాయిలాలకు తెరలేచింది. సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు ముందే రాజకీయ పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సభలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అధికార వైసిపి బుధవారం పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం చీరల బ్యాగులను యథేచ్ఛగా పంపిణీ చేయడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలో పులివెందుల ప్రత్యేకస్థానాన్ని సంతరించుకుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాతినిథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇటువంటి ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సభకు పెద్ద ఎత్తున జన సమీకరణలో భాగంగా తాయిలాల పంపిణీని ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. చెక్కుల పంపిణీ కార్యక్రమం ముగిసిన అనం తరం అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకత్వం ఓ ఐషర్ వాహ నంలో చీరలు కలిగిన ఆకర్షనీయమైన బ్యాగులను ఇష్టారాజ్యంగా పంపిణీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల షెడ్యూలు విడుదలకు ముందే తాయిలాలను పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఇదేతరహాలో ఇటీవల తొండూరు, వేముల, వేంపల్లి మండలాల్లో తాయిలాలను పంపిణీ చేయడం గమనార్హం. ఎన్నికల సభలను తలపించేలా పెత్తఎత్తున ప్రజలను సమీకరించడం, వారి సమీకరణకు అవసరమైన మేరకు పురుషులకు డబ్బులు, బిర్యా నీలను ఎర వేయడం, మహిళలకు చీరలు, జాకెట్లు వంటి తాయిలా లను ఎర వేయడం పరిపాటిగా మారింది. ఇటువంటి తాయిలాలకు పూనుకున్నట్లు తెలుస్తోందనే వాదన వినిపిస్తోంది.

ఆసరా కార్యక్రమంలో చీరలు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులతో బైజూస్ ప్రతినిధులు

జెఇఇ మెయిన్స్‌లో 'ఆకాష్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి – కడప అర్బన్

జెఇఇ మెయిన్స్‌లో కడప ఆకాష్ బైజూస్ విద్యార్థులు విజయ దుందుబి కొనసాగించారని ఆకాస్ బైజూస్ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం బైసూస్ విద్యా సంస్థలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నుంచి 10 మంది విద్యార్థులు 91కి పైగా పర్సెంటేజ్ సాధించారని చెప్పారు. రీజినల్ సేల్స్ అండ్ గ్రోత్ హెడ్ ఎం.భరత్‌కుమార్ మాట్లాడుతూ కడపలో ఆకాష్‌కు చెందిన విద్యార్థులు 99.97, అంతకంటే ఎక్కువ శాతం మార్కులు సాధించారన్నారు. ఎం.నాగ సంజయ్ 99.93, సాయి గణేష్ జస్వంత్ 98.87, ఎన్.నవంత్‌రెడ్డి 97.52, పి.గౌతమ్ 97.52, బైపిసి విద్యార్థిని సోఫియా ఫాతిమాఖానం తొలిప్రయత్నంలోనే 97 పర్సెంటేజ్ సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. సాధించారని తెలిపారు. సమావేశంలో బ్రాంచ్ హెడ్ మీరావలి, ఇంజినీరింగ్ అకాడమి హెడ్ మహమ్మద్ అప్సర్‌బాషా, సాయిరాం విద్యాసంస్థల చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమర వీరులకు నివాళి

ప్రజాశక్తి – కడప అర్బన్

పుల్వామా ప్రాంతంలో 2019, ఫిబ్రవరి 14న దేశం కోసం పోరాడుతూ అసువులుబాసిన అమర వీరులకు కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు నివాళులర్పించారు. బుధవారం కళాశాల ఎదుట కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. జై జవాన్, అమలర వీరులు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ప్రోగ్రాం ఆఫీసర్ జె.సురేష్‌బాబు పాల్గొన్నారు. కొప్పర్తి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. ప్రజలకు పరిశుభ్రతపై, ఆరోగ్య రక్షణపై ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. కార్యక్రమంలో సెఫ్ట్ అధికారి పి.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

చారిత్రక రచనా కవిపుంగవుడు 'భూతపురి'

ప్రజాశక్తి-కడప అర్బన్

ఆంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణ భారతం వంటి మహాకావ్యాలను రచించి సాహితీలోకంలో చారిత్రక రచనా కవిపుంగవుడుగా డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ చిరకీర్తిని సంపాదించుకున్నారని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. వైవీయూ ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో బుధవారం మహాకవి, శతావధాని డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ 87వ జయంతిని నిర్వహించారు. భూతపురి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఆచార్య టి.రామ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ సంస్కృతాంధ్ర భాషల్లో మహాపండితుడని, కవిగా, అవధానిగా, జ్యోతిష వాస్తుశాస్త్రజ్ఞులుగా బహుముఖీన ప్రతిభను ప్రదర్శించారన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ భూతపురి మన కడప పట్టణంలో గజారోహణ, గండపెండేర, స్వర్ణహస్త కంకణాది గొప్ప సత్కారాలు పొందడం విశేషమన్నారు. గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ భూతపురి నిరంతర అధ్యయనశీలి అని, అందువల్లనే అనేక రంగాల్లో రాణించగలిగారన్నారు. రచయిత కొత్తపల్లె రామాంజనేయులు మాట్లాడుతూ చారిత్రక కావ్యరచన చాలా కష్టమైందని తెలిపారు. భూతపురి సుబ్రహ్మణ్యశర్మ అనేక విలువైన చరిత్ర గ్రంథాలను ఎంతో ఓపికతో ఎత్తిరాసుకుంటూ శ్రీకృష్ణ భారత కావ్యాన్ని రచించారన్నారు.కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, సిబ్బంది, పాఠకులు వెంకట సుబ్బయ్య, మధుసూదన రెడ్డి, రంగ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో టిడిపి బలోపేతం కావాలి

ప్రజాశక్తి - దువ్వూరు

పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పుట్టా

ప్రతి గ్రామంలో టిడిపి బలోపేతం కావాలని ఆ పార్టీ మైదుకూరు ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. దువ్వూరులో బుధవారం ఆయన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీ తీసుకు రావాలని కోరారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎలాంటి కష్టాలు వచ్చినా ఏ క్షణమైన అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, పాపినేని రాంబాబు, కారపురెడ్డి సంజీవరెడ్డి, పాలిమేర రవీంద్రరెడ్డి, తాహిర్ హుస్సేన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టా ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరిక

చాపాడు : మండల పరిధిలోని వెదురూరు గ్రామంలో బుధవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వైసిపి అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య జనం ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సుబ్బరామిరెడ్డి, సుబ్బిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మల్లోత్రా, టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్లపాడులో..

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రాజుపాలెం మండలం పర్లపాడు గ్రామంలో టిడిపి నాయకులు నల్లదిమ్ము వెంకట శౌరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 10వార్డు మెంబర్ పెద్ద రాముడు, 3 వార్డు మెంబర్ వీరభాస్కర్ భార్య రమాదేవి, 50 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి టిడిపికి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి నూతన పుస్తకాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పుట్టపర్తి నారాయణాచార్యుల ప్రథమ శ్రేణి గ్రంథాలయానికి పాఠకుల అభీష్టం మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ గ్రూప్ -2కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల కోసం కాంపిటీషన్ పుస్తకాలను మంజూరు చేసింది. ఈసందర్భంగా అధికారిణి టి.తిరుపతమ్మ మాట్లాడుతూ కాంపిటీషన్ పుస్తకాలలో ముఖ్యంగా ఎపి హిస్టరీ, ఇండియన్ ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ, భారత రాజకీయ వ్యవస్థ, మోడ్రన్ ఇండియా, భారత రాజ్యాంగం, రాజకీయ వ్యవస్థ, పరిపాలన, భారతీయ సమాజం, ఆంధ్రప్రదేశ్ చరిత్ర సంస్కృతి వంటి అనేక పుస్తకాలు వచ్చాయన్నారు. పాఠకులు ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోగలరని ఆమె కోరారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

- నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని విశ్వనాథపురం ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి కమిటీ మెంబర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. బుధవారం ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై వెలసిన ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. పాలకమండలి సభ్యులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చైర్మెన్‌గా చెన్నకేశవరెడ్డి, కమిటీ మెంబర్లుగా పెద్ద గురివిరెడ్డి, చిన్న గురివిరెడ్డి, ఓబులరెడ్డి, నారాయణమ్మ, ఓబులమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి, ఎంపిపి టి.లక్ష్మయ్య, సర్పంచ్ భూమిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు జయరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తొలగించిన వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని 5వ సచివాలయ పరిధిలో తొలగించిన వాలంటీర్లును విధుల్లోకి తీసుకోవాలని బిడ్డాలమిట్టకు చెందిన పలువురు మహిళలు కోరారు. ఇటీవల జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వాలంటీర్లు విధుల్లో నిర్లక్ష్యం వహించారని వల్లెపు శివమ్మ, లావణ్య, రాజేష్, అజాది అనే వారిని అధికారులు తొలగించారు. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక బిడ్డాలమిట్టకు చెందిన పలువురు మహిళలు ఎంపిడిఒ కార్యాలయం వద్దకు వెళ్లారు. ఎంపిడిఒ అందుబాటులో లేకపోవడంతో సచివాలయ-5లోకి వెళ్లి సచివాలయ కార్యదర్శిని మహిళలు కలిశారు. తొలగించిన వల్లెపు శివమ్మ అనే వాలింటీర్‌ను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. శివమ్మ అనే వాలింటీర్‌ను తొలగించడం అన్యాయమని వారు సచివాలయ కార్యదర్శి రాఘవేంద్రకు వివరించారు. వాలంటీర్లు తొలగింపు తమ పరిధిలో లేదని సచివాలయ కార్యదర్శి రాఘవేంద్ర వారికి తెలిపారు. ఎంపిడిఒను కలవాలని చెప్పారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

వేంపల్లె : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘమేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఎపి జెఎసి పిలుపుమేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో రెవెన్యూ కార్యాలయంలో డిటికి ఎపి జెఎసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. 11వ పిఆర్సి బకాయిలను ఇప్పటివరకు చెల్లించ లేదన్నారు. ఉద్యోగుల జిపిఎఫ్, ఎపిజిఎల్ రుణాలు వంటి బకాయిలను చెల్లించాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా స్పందనలేదన్నారు. ఈనెల 15, 16న నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తామన్నారు. 17న తాలూకా కేంద్రాల్లో, 20న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామన్నారు. ఈనెల 24న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎపి ఎస్టీయు రీజియన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ, ప్రధాన కార్యదర్శి వై.భాస్కర్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శి మహబూబ్ బాషా, జిల్లా నాయకులు ఆవుల వెంకట్ పాల్గొన్నారు.

నేడు 12వ శిలువగిరి వార్షికోత్సవం

ముద్దనూరు : ముద్దనూరు-జమ్మలమడుగు రహదారిలోని పులికోన ఘాట్ వద్ద ఉన్న సీయోను కొండ శిలువగిరి 12వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నట్లు బుధవారం సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ దేవసహాయం తెలిపారు. ఎల్ఎమ్ కాంపౌండ్‌లోని సిఎస్ఐ చర్చ్ పాస్టర్ దేవసహాయం, సంఘ పెద్దలు, యూత్, సంఘస్తులు ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్య ప్రసంగీకులు దువ్వూరు ప్రిస్బిటర్ ఇన్‌ఛార్జి రెవరెండ్ పాస్టర్ దానియేలు, ముఖ్య అతిథులుగా రెవరెండ్ పాస్టర్లు బి.ప్రభాకర్, ఎన్.ప్రభాకర్, విక్టర్ ప్రేమ్‌సాగర్, మైకేల్ బాబు, రబ్బిన్‌బాబు, జాకబ్ ఫ్రాంక్, మోహన్, జమ్మలమడుగు సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అగస్టీన్ రాజు రానున్నట్లు తెలిపారు. భోజనం వసతి ఏర్పాటు చేశామన్నారు.

నమస్తే పథకంలో కార్మికుల వివరాలు నమోదు

పులివెందుల రూరల్ : పట్టణంలోని సెప్టిక్ ట్యాంకు శుభ్రపరుచు కార్మికులకు ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హత పొందుటకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులు తమ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయించామని కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. కార్మికుల జీవన భద్రతతోపాటు ఉపాధి కల్పన ఈ పథకం ఉద్దేశమన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో నమోదు కాబడిన కార్మికులకు రెట్టింపు వైద్య సహాయం, కార్మికుల పిల్లల చదువులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే స్కాలర్‌షిప్ పొందవచ్చునని తెలిపారు. సమావేశంలో నమస్తే ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ టి.మురళీధర్, వాలిడేటర్ పివి కృష్ణార్జునరెడ్డి, శానిటేషన్ సెక్రటరీలు, షీవరేజ్ ట్రీట్మెంట్ కార్మికులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు బాసటగా సిఎం జగన్

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మెగా చెక్కును అందజేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, అధికారులు, నాయకులు

డ్వాక్రా మహిళలకు బాసటగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిలిచారని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురంలో బుధవారం వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సింహాద్రిపురం మండలానికి నాలుగో విడతగా రూ.5.25 కోట్లు ఆసరా డబ్బులను అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాల అభ్యున్నతికి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బాసటగా నిలుద్దామని ఆయన మహిళలకు పిలుపునిచ్చారు. నియోజవర్గానికి సాగు, తాగునీటి ఇబ్బందులు లేకుండా పైడిపాలెం, పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్లలో నీటిని పూర్తి సామర్థ్యంలో నిల్వ చేశామన్నారు. ఏ ఒక్క ఎకరా ఎండిపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే చీనీ రైతుల కోసం పులివెందులలో మార్కెట్ సౌకర్యం కల్పించామన్నారు. ఇటీవల నల్గొండ జిల్లా రైతు పులివెందుల మార్కెట్ యార్డ్‌కు చీనీ కాయలు తెచ్చి విక్రయించారన్నారు. పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ఆసరా సొమ్మును సరైన రీతిలో వినియోగించుకోవాలన్నారు. గతంలో బ్యాంకుల వద్దకు డ్వాక్రా మహిళలు వెళ్లి రుణాల కోసం బ్యాంకర్లను అడిగేవారన్నారు. ప్రస్తుతం బ్యాంకర్లే డ్వాక్రా సంఘాల మహిళల వద్దకు వచ్చి రుణాలు విరివిగా ఇస్తామని చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. వైసిపి మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేసిన సిఎం, ఎంపీకి ఎల్లవేళలా అండగా నిలుద్దామన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ ఆనంద నాయక్, జడ్పిటిసి ఝాన్సీరాణి, ఎంపీపీ అరుణ, డిఆర్డిఏ ఏరియా కో-ఆర్డినేటర్ నీలకంఠరెడ్డి, ఎంపీడీవో సల్మాన్‌రాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఉప మండల అధ్యక్షురాలు సుభాషిని, ఎంపిటిసి జాఫర్, రూరల్ సీఐ బాల మద్దిలేటి, ఎస్ఐ అనిల్‌కుమార్, ఏపిఎం మంజునాథ్, మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎన్నికల ప్రచారం : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తాను గురువారం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్మన్ చాంబర్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తనను లక్ష ఓట్ల పైచిలుకు మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని భావిస్తున్నట్లు అభిప్రాయపడ్డారు. తాను, తమ ప్రభుత్వం ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసి ఉంటేనే వైసిపికి ఓటేయాలని పిలుపునిచ్చారు. ప్రచారం గురువారం ఉదయం రామేశ్వరంలోని శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు, మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలతోపాటు జగన్, రాచమల్లు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు పాల్గొన్నారు.

చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

ప్రజాశక్తి - చాపాడు

చాపాడులో బుధవారం నూతన సిఎస్ఐ చర్చి నిర్మాణానికి ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతబడిన చర్చి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరడంతో ప్రభుత్వం తరపున రూ.12 లక్షలు మంజూరు చేయించామన్నారు. పనులను వెంటనే ప్రారంభించి చర్చి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పిఆర్ ఎఇ ఈశ్వరయ్యకు సూచించారు. గ్రామస్తులు ఐక్యమత్యంగా చర్చి నిర్మాణానికి కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే, నాయకులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, ఎంపిపి టి.లక్ష్మయ్య, మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, గృహసారధుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ భర్త శాంతరాజు, వైసిపి నాయకులు పివి రమణారెడ్డి, ఎస్ఆర్ బాలనరసింహారెడ్డి, జయరామిరెడ్డి, సివి సుబ్బారెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, జయరాజు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

భారతదేశానికే ఆదర్శం దామోదరం సంజీవయ్య

సంజీవయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బండి జకరయ్య

ప్రజాశక్తి - కడప

దామోదరం సంజీవయ్య యావత్ భారతదేశానికి ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య అన్నారు. బుధవారం బండి జకరయ్య ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ దామోదరం సంజీవయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా బండి జకరయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, సూర్యుడు, వేణుగోపాల్, ఆఫీస్ కార్యదర్శి సుధాకర్, సత్యం పాల్గొన్నారు.

కలెక్టరేట్ స్పందన హాలులో.. దళిత కుటుంబంలో జన్మించి.. ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన దామోదరం సంజీవయ్య యావత్ భారత దేశానికే ఆదర్శం.. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ఇన్‌ఛార్జి డిఆర్ఒ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ స్పందన హాలులో దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఒ వెంకట్రావు, డిఐఒ విజయ్‌కుమార్, డిసిహెచ్ఎస్ హిమదేవి, డిప్యూటీ కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్‌కుమార్, సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది పెద్ద ఎత్తున హాజరైయ్యారు.

వేంపల్లె : కాంగ్రెస్ పార్టీ దళిత పక్షపాతి అనేందుకు స్వర్గీయ దామోదరం సంజీవయ్య నిదర్శనమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం దామోదరం సంజీవయ్య 103వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవయ్య అసలైన కాంగ్రెస్ వాది, స్వాతంత్ర్య సమరయోధుడు, నిరాండబరుడు, పరిపాలనాదక్షుడు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, నరసింహారెడ్డి, బద్రి, రాఘవయ్య, వెంకటేష్, అమర్, బాలం సుబ్బరాయుడు, ఆరుశేర్ల సుబ్బరాయుడు, నామా వినయ్ పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

స్థానిక నగరపంచాయతీ పరిధిలో నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయానికి సంబంధించిన పట్టాలను బుధవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం పేదల సొంతింటి కలను జగన్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. టిడ్కో ఇళ్ల సముదాయాల్లో మొత్తం 33 బ్లాక్‌లను నిర్మించారు. ఒక్కో బ్లాక్‌కు 48 ఇళ్లు ఉన్నాయి. వీటికి సంబంధించిన పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణయ్య, కౌన్సిలర్లు, టిడ్కో అధికారులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

విదేశీ యూనివర్సిటీలతో సామాజిక అసమానతలు

మాట్లాడుతున్న తవ్వా సురేష్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

విదేశీ యూనివర్సిటీల వల్ల సామాజిక అసమానతలు పెరుగుతాయని జనవిజ్ఞాన వేదిక (జెవివి) జిల్లా కార్యదర్శి హేమంత్‌కుమార్ అన్నారు. జెవివి ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 'విదేశీ యూనివర్సిటీలకు అనుమతులు-ఉన్నతవిద్యకు దూరమవుతున్న అట్టడుగువర్గ విద్యార్థులు' పుస్తక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజనీకొఠారి కమిషన్ విద్య వ్యవసాయం, పారిశ్రామిక, సేవారంగాలకు అనుబంధంగా ఉండాలని తెలిపిందన్నారు. కానీ ఈ రోజు విదేశీ యూనివర్సిటీల పేరుతో సామాజిక అసమానతలు పెంచుతూ ఆర్థిక దోపిడీ చేయడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని ప్రజలు వ్యతిరేకించాలన్నారు. విద్య కొనుక్కొనే వాణిజ్య వస్తువుగా మారకూడదన్నారు. జెవివి ఉపాధ్యక్షుడు వేంపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పెంచాలని చెబుతూ విదేశీ యూనివర్సిటీలకు అనుమతులిచ్చారుగానీ మనం గమనిస్తే ప్రభుత్వ యూనివర్సిటీలలో చదివినవారే ప్రపంచంలో ఉన్నతస్థాయిలో ఉన్నారనేది వాస్తవమన్నారు. 5,6 శతాబ్దాల్లో ఆర్యభట్ట, భాస్కర చాలా గొప్పజ్ఞానాన్ని అందించారన్నారు. రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మనకు కావాల్సింది మనల్ని దోచుకునే విదేశీ యూనివర్సిటీలు కాదని మనల్ని నిలబెట్టే ప్రత్యామ్నాయ విద్యా విధానమన్నారు. కార్యక్రమంలో జెవివి నాయకులు కార్తిక్, అధ్యాపకులు భువన్, ప్రసాద్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

జగనన్న ఆరోగ్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని 2వ వార్డు కౌన్సిలర్ ద్వార్శల భారతి అన్నారు. స్థానిక శాస్త్రినగర్ సచివాలయ పరిదిలోని పేదలకు బుధవారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. శిబిరాన్ని కౌన్సిలర్ సందర్శించి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం రూ.25లక్షల వరకు ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచిత సేవలందిస్తోందన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ సిబ్బందికి సూచనలు చేశారు. డాక్టర్ శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలిక స్వల్పకాలిక వ్యాధిగ్రస్తులకు, గర్భిణులు, బాలింతలకు చికిత్సలు చేసి అవసరమైన మందులు ఇచ్చామన్నారు. 408 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో స్పెషలిష్టు వైద్యులు సత్య హరీష్‌రెడ్డి, హేమంత్, హిమబిందు, ఆప్తాల్మిక్ అధికారి వినోద్ కుమార్, కమ్యూనిటీ ఆర్గనైజర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - మైదుకూరు

ర్యాలీలో ఆర్‌టిసి డిఎం శ్రీనివాసరావు, సిబ్బంది, విద్యార్థినులు

విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అప్పుడే ప్రమాదాలకు తావు ఉండదని మైదుకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కెజిబివి పాఠశాల విద్యార్థినులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే క్షేమంగా వారివారి గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని తెలిపారు. వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. కడప రోడ్డులోని జడ్పీ పాఠశాలలో విద్యా ర్థులకు వక్తృత్వ పోటీలు, ఎంపిపి పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు. ఆర్‌టిసి సిబ్బంది విజయమ్మ, సుబ్బయ్య, లక్ష్మయ్య, అమ్మ సేవా సంస్థ ప్రతినిధి వాగ్దాడం శివశంకర్, నెహ్రూ కేంద్ర వాలంటీర్ సురేంద్ర, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పులివెందుల ఎంవిఐ ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. 35వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం పులివెందులలోని చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పాఠశాల ఆవరణలో బుధవారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బ్రహ్మంగారిమఠం అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామి విచ్చేశారు. ఆయనచే అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మాఘమాసంలో వచ్చే వసంత పంచమి ఎంతో ముఖ్యమైందని వివరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు.

గౌతమ్ పాఠశాలలో..

ఖాజీపేట : స్థానిక టీచర్స్ కాలనీలోని గౌతమ్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతిదేవి అమ్మవారికి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక పూజలు చేసింది. తల్లిదండ్రులు తమ పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్సర్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో..

పులివెందుల రూరల్ : స్థానిక నారాయణ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతిదేవిని అలంకరించి వేద మంత్రాలు చదివించారు. ముఖ్య అతిథిగా ఎజిఎం చెన్నకేశవ రాజు పాల్గొనగా.. పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.సునీతారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీపూజిత, స్లేట్ స్కూల్లో..

జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని శ్రీ పూజిత, స్లేట్ స్కూల్‌లో చిన్న పిల్లలకు బుధవారం అక్షరాభ్యాసం చేయించారు. శ్రీ పూజిత పాఠశాలలో 30 మంది, స్లేట్ స్కూల్స్‌లో 30 మంది చిన్న పిల్లలచే అక్షరాలు దిద్దించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాల కరస్పాండెంట్స్ మోహన్‌రెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులు

ప్రజాశక్తి - మైదుకూరు

స్థానిక శ్రీబాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం బ్లాక్ డే సందర్భంగా పుల్వామా దాడిలో అమరులైన వీరులకు నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవికల్యాణ్ మాట్లాడుతూ వీరుల త్యాగం మరువలేనిదన్నారు. సైనికుల జీవిత గమ్యాలు, వారి త్యాగఫలితాలు విద్యార్థుల పుస్తకాల్లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్బి సురేష్ బాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పుల్వామా దాడిలో వీర మరణం పొందిన సిఆర్పిఎఫ్ జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. మాజీ కర్నల్ కందనూరు గోపి మాట్లాడుతూ పుల్వామా ఘటన జరిగిన వెంటనే యావత్ భారతదేశం దిగ్భ్రాంతికి గురైందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు దైవభక్తితోపాటు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఉన్నత చదువులతో ఆర్మీలో చేరి దేశానికి సేవ చేయాలని సూచించారు. మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్ వల్లి మాట్లాడుతూ మన భారతీయ జవాన్లు సరిహద్దులో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని, కనుకనే మనం ఇక్కడ స్వేచ్ఛగా ఆనందంగా జీవిస్తున్నామన్నారు. శత్రు దేశాలు మన దేశం మీద యుద్ధం చేయడానికి వచ్చినప్పుడు మనమందరం ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. మాజీ కర్నల్ గోపి, మాజీ ఆర్మీ ఉద్యోగి పుల్లయ్యను సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు జూటూరు విజయకుమార్, ఇమ్మిడిశెట్టి సతీష్‌బాబు, వాగ్దాడం శివశంకర్, పాఠశాల సిబ్బంది, తవ్వా ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ ఆటోలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీకి మంజూరైన తొమ్మిది ఎలక్ట్రిక్ ఆటోలను నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణయ్య ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎర్రగుంట్ల నగర పంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో 9 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగిరెడ్డి, చంద్రకళ, ఎరికల్‌రెడ్డి, భాస్కర్, ప్రశాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, ఆర్వో గంగిరెడ్డి, మేనేజర్ పుల్లయ్య పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MAHABOOB CHAND**, W/o Bahadurnaik Syed Noor R/o. 63/155-2-6, Akkayapalli, Ravindra Nagar, Kadapa City, YSR Kadapa Dist, A.P. do here by Changed my name as **BAHADURNAIK MAHABOOB CHAND** (new name) Henceforth then now I may be called as **BAHADURNAIK MAHABOOB CHAND.**

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
I.A. No. 2121/2016
O.S. No. 483/2011

Chenchala Subramanyam, S/o. Chenchala Subbarayudu, Hindu, aged about 46 years, Employee, residing at D.No. 2-7-648, Jandamanu Veedhi, Pulivendula Town, Kadapa District.
...Petitioner/Plaintiff
AND
C. Reddaiah @ C. Pedda Reddaiah, S/o. Late C. Gangulappa, Hindu, aged about 50 years, Business, residing at D.No. 3-1-175, Jayaramsetty Street, Pulivendula Town, Kadapa District.
...Respondent/Defendant

NOTICE TO RESPONDENT

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant to appear on 01-03-2024 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//
ANDE SUBRAMANYAM
Advocate for Plaintiff
KADAPA. Cell: 9440424765

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE KADAPA
E.P. No. 81/2018
O.S.No. 379/2010

Kapil Chit Funds Pvt. Ltd. Kadapa Branch, Represented by its Recovery Manager
... Petitioner / D.Hr
VS
B. Bhavarathnam, S/o. Venkatappa, Hindu, Resident of Flat No. 402, Santhi Apartments, Dwaraka Nagar, Kadapa City & District.
... Respondent/ J. Dr. No.2

NOTICE TO RESPONDENT NO.2

పై నెంబర్‌లోని పిటిషనర్ కంపెనీ 2వ రెస్పాండెంట్ అయిన మీ మీద E.P. మొత్తం రాబట్టు కొనుటకు గాను పై నెంబర్ E.P. ని దాఖలు చేసినందున యిందువిషయమై మీ హాజరు గాను **27.02.2024** న తేదిన వాయిదా ఉన్నది. అ తేది న ఉదయం **10.30** గంటలకు మీరు ఖుద్దునగానీ, వకీలు ద్వారాగాని పై కోర్టులోనందు హాజరై కోర్టువారితో ఏమైనా అక్షేపణలున్న యెడల మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
వాయిదా తేది 27.02.2024

M. NAGI REDDY
Advocate,
Kadapa